సాక్షి తిరుపతి

మంగళవారం । 9 । ఏప్రిల్ । 2024




సంక్షేమం, అభివృద్ధే అజెండా

సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. - 2లో



సమాజ హితం..

సమాజ హితం.. అల్లా సిద్ధాంతమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. - 2లో



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళవారం(సా)	సహర్ బుధవారం(ఉ)
తిరుపతి	6-28	4-43
గూడూరు	6-23	4-38

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి ఆదివారం అర్ధరాత్రి వరకు 73,801 మంది స్వామివారిని దర్శించుకోగా, 23,055 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.72 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

నీటి సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితిసింగ్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై కమాండ్ కంట్రోల్ రూం 0877–2256766కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్, పీడీ డ్వామా శ్రీనివాసప్రసాద్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో మరింత అప్రమత్తం



శిక్షణలో పలు అంశాలను తెలియజేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: ఎన్నికల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మరోవైపు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం ఆయన తిరుపతి తుడా సర్కిల్ వద్ద కచపి ఆడిటోరియంలో వివిధ భద్రతా విభాగాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంబంధిత అధికారులకు ఎంసీసీపై శిక్షణ ఇస్తామన్నారు. మోడల్ కోడ్ అమలుపై మూడు రోజుల పాటు గ్రామ, వార్డు పరిధిలో బీఎల్‌ఓలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పోస్టర్లు తదితరాలు తొలగించాలన్నారు. సీ విజిల్ ఫిర్యాదులు అందిన 100 నిమిషాల్లో అప్రమత్తమై పరిష్కరించనున్నట్టు వెల్లడించారు. జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జీఎం స్మార్ట్ సిటీ చంద్రమౌళి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు చెన్నయ్య, చరణ్ రుద్రరాజు, సూర్యనారాయణ, ప్రసాదరావు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక రాజీనామా



రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

రేణిగుంట: మండలంలో గాజులమండ్యం సచివాలయంలో పని చేస్తున్న 26 మంది గ్రామ వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబుకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తొలి నుంచి వలంటీర్లపై చిన్నచూపు ధోరణితోనే వ్యవహరిస్తున్నారని వాపోయారు.

అభివృద్ధి సిరికాళహస్తి!



శ్రీకాళహస్తి ముఖ చిత్రం

మూగజీవుల ముక్తి క్షేత్రం ఆధ్యాత్మిక.. అభివృద్ధి పరిమళాలు విరజిమ్ముతోంది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి.. సంక్షేమంతో పట్టణం దిశదిశలా విస్తరిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారం.. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సంకల్పంతో నవీన సిరికాళహస్తిగా రూపుదిద్దుకుంటోంది. గతంలో కనీవిని ఎరుగని రీతిలో భూగర్భ విద్యుత్ లైన్, ఆధ్యాత్మికత ఉట్టిపడే విద్యుత్ లైట్లు, అరుణాచలేశ్వరుడి తరహాలో గిరిప్రదక్షిణ రోడ్డు, ఆహ్లాదాన్నిచ్చే స్వర్ణముఖి నది కరకట్ట, పట్టణంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధి, కలంకారీ క్రాఫ్ట్, గ్రంథాలయ భవనం, ఏరియా ఆస్పత్రి ఆధునీకరణ.. అబ్బో ఒకటా రెండా.. ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లే కనిపిస్తున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిపొడుస్తూ.. అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాయి. ఈ ఐదేళ్ల కాలంలో శ్రీకాళహస్తి పట్టణంలో జరిగిన అభివృద్ధిపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

– శ్రీకాళహస్తి/ రేణిగుంట

- శరవేగంగా శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధి
- నాలుగు మాడ వీధుల్లో అండర్‌గ్రౌండ్ విద్యుత్
- అరుణాచలం తరహాలో కైలాసగిరి ప్రదక్షిణ మార్గం
- రూ.3కోట్లతో దక్షిణకైలాస ముక్తిధామం
- స్థానికంగానే రెవెన్యూ డివిజనల్ కార్యాలయం
- ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అబ్బురపరుస్తున్న వైనం
- హర్షిస్తున్న శ్రీకాళహస్తి జనం

ఆఖరి మజిలీకి రుద్రభూమి



శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు ఆఖరిమజిలీ సంతృప్తికరంగా సాగాలని 'దక్షిణ కైలాస ముక్తిధామం' పేరుతో అధునాతన హిందూ శ్మశాన వాటికను స్వర్ణముఖీ నది ఒడ్డున నిర్మించారు. రూ.3 కోట్లతో మొదటి విడతగా శ్మశాన వాటికను 2 ఎకరాల్లో గ్యాస్ బర్నింగ్ ప్లాంట్, స్టోరేజీ వాల్స్, తులసి వనాలు, గార్డెనింగ్, కలంకారీ చిత్రాలను గోడలపై చిత్రీకరించారు. మొత్తం 27 ఎకరాల్లో దక్షిణ కైలాస ముక్తిధామం తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నదిపై కొత్త డ్యాం

స్వర్ణముఖీ నదిలో నీటిని నిల్వ చేసేందుకు రూ.53 కోట్లతో కొత్త డ్యాం నిర్మించనున్నారు.

గ్రేడ్– 1 మున్సిపాలిటీ

స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి మరీ శ్రీకాళహస్తికి ఆర్డీఓ కార్యాలయాన్ని మంజూరు చేయించారు. అలాగే ఎప్పటి నుంచో గ్రేడ్–3 మున్సిపాలిటీకే పరిమితమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటీని గ్రేడ్–1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించారు.

రూ.12 కోట్లతో ఏరియా ఆస్పత్రి ఆధునీకరణ



శ్రీకాళహస్తి నియోజకవర్గంతోపాటు మరో రెండు నియోజకవర్గాలకు చెందిన రోగులు స్థానిక ఏరియా ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతుంటారు. 100 పడకల ఆస్పత్రి అని పేరేగానీ గతంలో ఇక్కడ ఎలాంటి వసతులు, వైద్య పరికరాలు ఉండేవి కావు. సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేయడంతో ఆస్పత్రి రూపురేఖలే మారిపోయాయి. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. ట్రామాకేర్ సెంటర్‌తోపాటు అన్ని విభాగాల వైద్య సేవలను, అందుకు అవసరమైన వైద్య పరికరాలను సమకూర్చారు.

శ్రీకాహస్తి మున్సిపాలిటీ సమాచారం


జనాభా: సుమారు | లక్ష మంది

వార్డుల సంఖ్య: 35

శ్రీకాళహస్తికి క్రాఫ్ట్ విలేజ్

కళల కాణాచి శ్రీకాళహస్తిలో రూ.10 కోట్ల వ్యయంతో ఏపీ టూరిజం సముదాయం సమీపంలో 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ కలంకారీ భవన నిర్మాణ పనులు చేపట్టారు. ఈ భవనంలో కళాకారులు కలంకారీ ఉత్పత్తులు, మరిన్ని హస్తకళలను రూపొందించనున్నారు. అలాగే వారి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో క్రాఫ్ట్ విలేజ్ పేరుతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

శివం టు శివం రోడ్డు నిర్మాణం



పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి నాయుడుపేట–పూతలపట్టు హైవే వద్దనున్న అర్ధనారీశ్వరాలయం వరకు రూ.40కోట్ల వ్యయంతో 60 అడుగుల రోడ్డు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. మొదటి విడతగా రూ.20 కోట్లతో పనులు ప్రారంభించారు.

రూ.14 కోట్లతో అండర్‌గ్రౌండ్ విద్యుత్




పట్టణంలోని నాలుగు మాడ వీధులు గతంలో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల చిక్కుముడితో ముప్పుతిప్పలు పెట్టేవి. ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి,అమ్మవార్ల ఊరేగింపు, రథోత్సవం రోజుల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వచ్చేది. ఎలాగైనా ఈ సమస్య పరిష్కరించాలన్న కృతనిశ్చయంతో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి రూ.14 కోట్లు వెచ్చించి అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఆకర్షించే'నది'



స్వర్ణముఖీ నది ప్రాశస్త్యాన్ని గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే స్వర్ణముఖీనది ఆనకట్ట అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. నదికి పడమటి వైపున, ఆనకట్ట సుందరీకరణకు రూ.14.5 కోట్లు వెచ్చించారు. ఇందులో రూ.7 కోట్లతో మొదటి విడతగా కట్ట అభివృద్ధి పనులు పూర్తి చేశారు. రెండో దశలో రూ.7.5 కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టనున్నారు.

శ్రీ-కాళ-హస్తి కాంతులు



ఏర్పాటైన అధునాతన విద్యుత్ దీపాలు

నాలుగు మాడ వీధుల్లో ఆధ్యాత్మిక శోభ ప్రతిబింబించేలా రూ.2 కోట్లతో ప్రత్యేక విద్యుత్ స్తంభాలు, లైట్లను ఏర్పాటు చేశారు. తేరువీధిలో మహానంది, నెహ్రూవీధిలో సాలిపురుగు(శ్రీ), నగరి వీధిలో సర్పం(కాళ),బజారు వీధిలో ఏనుగు(హస్తి) ప్రతిమలతో కూడిన దీపాలను ఏర్పాటు చేశారు. ఇవి ప్రత్యేక ఆకర్షణతోపాటు ఆధ్యాత్మిక డోలికల్లో భక్తులు, స్థానికులను ముంచెత్తుతున్నాయి.

'అమృత'ధార



శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది వెంబడి ఉన్న మురుగునీటిని శుద్ధి చేసి తాగు, సాగునీటి అవసరాల కోసం వినియోగించేందుకు కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ.32 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో అర్ధనారీశ్వరస్వామి గుడి సమీపంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో మురుగు నీటి శుద్ధి ప్లాంటు నిర్మాణం జరుగుతోంది.

రూ.16.5 కోట్లతో గిరి ప్రదక్షిణ రోడ్డు



ఏర్పాటైన కొండచుట్టు రోడ్డు

పంచలింగాలలో వాయులింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో కైలాసగిరి ప్రదక్షిణకు ప్రత్యేక స్థానముంది. ప్రతియేటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శివపార్వతుల కల్యాణోత్సవానంతరం ఒకసారి, సంక్రాంతి కనుమ రోజున మరోసారి స్వామి, అమ్మవార్ల గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. దక్షిణ కైలాస కొండల చుట్టూ 21 కి.లో గిరిప్రదక్షిణ మార్గంలో గతంలో చిట్టడవిని తలపించేది. భక్తులు ఈ మార్గంలో నడిచేందుకు అవస్థలు పడేవారు. అయితే ఈ మార్గంలో ఇప్పటికే 12 కి.మీ మేర సిమెంటురోడ్డు, మురుగునీటి కాల్వలను నిర్మించారు. 14 చోట్ల విడిది మండపాలను సిద్ధం చేశారు. తేజోలింగ క్షేత్రంగా విరాజిల్లుతున్న అరుణాచల క్షేత్రం తరహాలో కైలాసగిరి ప్రదక్షిణ మార్గాన్ని అభివృద్ధి చేసి ప్రతి పౌర్ణమికి భక్తులు గిరి ప్రదక్షిణ చేసి ముక్తిని పొందేలా వేగంగా అడుగులు పడుతున్నాయి.

ఎంతో మార్పు



నేను చిన్నప్పటి నుంచి శ్రీకాళహస్తిలో ఉన్నా. ఈ ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది. పట్టణంలోని నాలుగు మాడ వీధుల్లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ పవర్‌కేబుల్ ఏర్పాటు, భక్తిభావం పెంపొందేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆర్‌డీవో కార్యాలయం ఇక్కడికి తీసుకురావడం ఎంతో సంతోషకరం. శ్మశాన వాటిక అభివృద్ధి, స్వర్ణముఖీనది కరకట్ట అభివృద్ధి పనులు, కొండచుట్టు బాట ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు కళ్లముందు కనిపిస్తున్నాయి.

– చందమామల కోటయ్య, శ్రీకాళహస్తి

సంతోషకరం



శ్రీకాళహస్తి స్వామి, అమ్మవార్లు ప్రతి సంవత్సరం రెండుసార్లు కైలాసగిరి ప్రదక్షిణకు వెళతారు. వేలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. అయితే గతంలో కొండచుట్టు మార్గం చాలా అధ్వానంగా ఉండేది. ప్రస్తుతం ఆ మార్గంలో సిమెంటురోడ్లు వేశారు. మండపాలను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, విడిది కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో నాలుగుమాడ వీధుల్లో సర్పం, ఏనుగు, సాలిపురుగు, నంది ఆకృతులతో కూడిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం సంతోషంగా ఉంది.

– సునీతాసింగ్, శ్రీకాళహస్తి

చాలా సంతృప్తిగా ఉంది



శ్రీకాళహస్తి ప్రజలు నమ్మి 30 ఏళ్లపాటు ఓట్లు వేసి గెలిపించిన వారు నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా పక్క రాష్ట్రంలో చేరి వారి సొంత వ్యాపారాలు చేసుకుని ఆస్తులను కూడబెట్టుకున్నారు. 2014లో నేను ఓడిపోయినప్పుడు కొంత నిరాశ చెందాను. అయినా నియోజకవర్గ ప్రజలు పెత్తందార్ల చేతిలో నలిగిపోతున్నారని గుర్తించి ఆ ఐదేళ్లు ప్రజాసమస్యలపై పోరాడాను. 2019 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచాక, ప్రజలకు మేలు చేసినప్పుడే మళ్లీ మనల్ని ఆదరిస్తారని విశ్వసించాను. అందుకే నిత్యం శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా నిలిచాను. ఈ ఐదేళ్లలో కరోనా రెండేళ్లు పోను మూడేళ్లలో దాదాపు రూ.300 కోట్ల అభివృద్ధి పనులు చేశాం. శ్రీకాళహస్తి రూపురేఖలనే మార్చాను. ఇక్కడకు దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులను ఓ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా కళాత్మకమైన అభివృద్ధి చేసి చూపా. సొంత నిధులు వెచ్చించి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నా. 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని మూడేళ్లలో చేసి చూపినందుకు చాలా సంతోషంగా ఉంది. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా.


– బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, శ్రీకాళహస్తి

కొండపై కొత్త సందడి



మహావిష్ణువు





శ్రీరాముడు



తిరుమలలో కొత్త సందడి నెలకొంది. సోమవారం శ్రీక్రోధినామ సంవత్సరాన్ని పురస్కరించుకుని కొంగొత్త సొంబగులు అద్దుకుంది. శ్రీవారి ఆలయం, పరిసరాలను చూడముచ్చటగా తీర్చిదిద్దారు. ఉదయం ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.

– తిరుమల

క్లుప్తంగా

కింగ్‌స్కూల్ సందర్శన



పాఠశాలలో స్విట్జర్లాండ్ ఉపాధ్యాయులు ఎలిజబెత్, కిర్‌స్టెన్

సత్యవేడు: పంచాయతీ పరిధిలోని కింగ్ స్కూల్ (ప్రయివేటు)ను స్విట్జర్లాండ్ ఉపాధ్యాయ బృందం పరిశీలించింది. సోమవారం స్విట్జర్లాండ్ టీచర్స్ ఎలిజబెత్, కిర్ స్టెన్‌లకు ప్రవేటుకాన్వెంట్ నిర్వాహకుడు కేపీ శ్రీనివాస రాజు స్వాగతం పలికారు. టీచర్స్ బృందం కిండర్ గార్డెన్ తరగతులను పరిశీలించారు. విద్యా బోధనను ఆన్‌లైన ద్వారా ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్విట్జర్లాండ్‌లో ఒక తరగతికి 15 మంది పిల్లలు మాత్రమే ఉంటారని, ఇక్కడ అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఆ దేశంలో ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నార న్నారు. ఉన్నత చదువులకు వచ్చే విద్యార్థులు ఆ దేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. చిల్డ్రన్స్‌హోం అధినేత డాక్టర్ ఎడ్విన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇతర దేశాల విద్యార్థులు పాఠశాలను సందర్శిస్తున్న

సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా

- చంద్రబాబు పొత్తులు, ఎత్తులు చిత్తులే
- తిరుపతిలో అభినయ్‌ని ఆశీర్వదించండి
- 24, 25, 45 వార్డుల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



తిరుపతి 25వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, వార్డు నాయకులు నరిసింహాచారి, సునీల్‌చక్రవర్తి

తిరుపతి మంగళం : సంక్షేమం, అభివృద్ధే జగనన్న అజెండా అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో ఆయన అందించిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి నగరంలోని 24, 25, 45 డివిజన్లలో సోమవారం కార్పొరేటర్లు నరిసింహాచ్చారి, డాక్టర్ అనీష్‌రాయల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ ముద్ర నారాయణ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. హారతులు పట్టి, పూల వర్షం కురిపించి ఆత్మీయతను పంచారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని ప్రతినబూనారు. అనంతరం భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ గత 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏ చిన్నపాటి మేలు చేయలేదు కాబట్టే ఎన్నికల్లో ఒక్కడిగా వచ్చి పోటీ చేసే దమ్ములేక జనసేన, బీజేపీలతో పొత్తులు పెట్టుకున్న ప్రజాద్రోహి చంద్రబాబు అన్నారు. ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకున్నా, ఎన్ని ఎత్తులు వేసినా చివరకు అయ్యేది చిత్తేనన్నారు. జగనన్న అందించిన సుపరిపాలనతో ప్రతి పేదవాడి జీవితాన్ని మార్చేశాయన్నారు. ఒక్క తిరుపతిలోనే రూ.1,700 కోట్లతో అభివృద్ధి చేయగలిగామంటే అది కేవలం జగనన్న సహకారం వల్లేనన్నారు. చిన్న వయసులో పెద్ద ఆలోచనలు చేసి తిరుపతిని ఎంతో అభివృద్ధి చేసిన అభినయ్‌ని నగర ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అభినయ్‌ని గెలిపిస్తే తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాడని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలంబాలాజీ, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దుద్దేల బాబు, దేవదానం, కంకనాల రమేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నైనారు మధుబాల, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి మునిరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, దూదికుమారి, వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ సభ్యులు ఎం.సునీల్‌చక్రవర్తి, పార్టీ నాయకులు అచ్చుల, సోమశేఖర్, ఎం.సిద్దయ్య, తాల్లూరి ప్రసాద్, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, ఎన్‌వీ.సురేష్‌రాయల్, పెరుగుబాబ హాయాదవ్, ఆర్‌వి మగి మొదిలియార్, మహ్మద్‌రఫీ, శ్రీనివాసులురెడ్డి, గీతాయాదవ్, శారద, విజయ రాయల్, విజయలక్ష్మి, శాంతారెడ్డి, పుణీత, పుష్పలత పాల్గొన్నారు.

సమాజహితం.. అల్లా సిద్ధాంతం



హాజరైన ముస్లింలు(ఇన్‌సెట్) వడ్డిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

– ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: సమాజంలోని ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని, తోటి వారిపట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలన్నది అల్లాహ్ బోధించిన సిద్ధాంతమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట పెద్ద మసీదు ఆవరణలో సోమవారం రాత్రి ముస్లిం నేతలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలిసి హాజరయ్యారు. అలాగే ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తొలుత మసీదులో ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకుని ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ ముస్లింలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానన్నారు. అనంతరం ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించారు. ఈ విందు కార్యక్రమంలో సుమారు 10వేల మంది పాల్గొన్నారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు రసూల్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, కో–ఆప్షన్ సభ్యుడు హసన్, రఫీ, ఇరానీ ఖాదర్, షబ్బీర్, మహబూబ్ బాషా, రహీం, రహంతుల్లా, రిజ్వాన్, రిహాన్, సికిందర్, షాజహాన్, అక్బర్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా సార్వత్రిక ఎన్నికలు



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

జిల్లా ఎన్నికల సమాచారం

ఎన్నికల నోటిఫికేషన్	–	ఏప్రిల్ 18
నామినేషన్ల స్వీకరణ	–	18 నుంచే ప్రారంభం
నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ	–	25
నామినేషన్ల పరిశీలన	–	26
నామినేషన్ల ఉపసంహరణ	–	29
పోలింగ్	–	మే 13
కౌంటింగ్	–	జూన్ 4

జిల్లా సమాచారం

అసెంబ్లీ నియోజకవర్గాలు	–	7
పార్లమెంటరీ నియోజకవర్గాలు	–	1
ఓటర్ల సంఖ్య ఏప్రిల్7 నాటికి	–	18,03,211

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన సోమవారం ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని వివరించారు. ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండివారు ఈ నెల 14వ తేదీలోపు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను కూడా సచివాలయ పరిధిలోని వలంటీర్లకు అప్పజెప్పలేదన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన 18 మంది వలంటీర్లను, ఒక రేషన్ డీలర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులు ఐదుగురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు సీజర్ కేసులు 203 నమోదైనట్టు తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా జిల్లాలో 510 కేసులు నమోదుకాగా అందులో 390 పరిష్కరించామన్నారు.

ముదిరాజ్‌ల మహాసంకల్ప ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ముదిరాజ్‌లు

శ్రీకాళహస్తి: పట్టణంలో సోమవారం సుమారు మూడు వేల మంది ముదిరాజ్‌లతో మహాసంకల్ప ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వైవీ రమణయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ –డీ నుంచి బీసీ–ఏ గ్రూప్‌నకు మార్చాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 20 వేల పైచిలుకు ముదిరాజ్‌లు ఉన్నారని, వారు రాజకీయంగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యువత అధ్యక్షులు గురుమూర్తి, కపిల్, గోవిందస్వామి, కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఈశ్వర్, అయ్యప్ప, అమరావతి, నాగలక్ష్మి, సునీత, పద్మశ్రీ, లోకేష్, రాజా, సతీష్, నరేంద్ర, శీను, తిరుపాల్, బత్తినయ్య తదితరులు పాల్గొన్నారు.

మోసం..చంద్రబాబు నైజం



ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం
- ఎన్నికల ప్రచారంలో నెదురుమల్లి పిలుపు

రాపూరు: ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం పంగిలి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే, మాయమాటలు చెప్పి ప్రజలు మోసం చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని ధ్వజమెత్తారు. పంగిలి గ్రామంలో రోడ్లు వేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన స్థానికులను అభ్యర్థించారు.

రాపూరులో ఇఫ్తార్ విందు

రాపూరులోని షాదీమంజిల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వ్యవసాయ సలహామండలి కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు



తిరుపతి : కాంగ్రెస్ పార్టీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి



గూడూరు : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, విజయమోహన్‌రెడ్డి

ఏర్పేడు: జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు పెరుగుతోంది. ఇందులో భాగంగా ఏర్పేడు మండలం, మడిబాక పంచాయతీ , రాజులకండ్రిగలో శనివారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 15 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఇందులో సోమశేఖర్ నాయుడు, శంకర్ రాజుతో పాటు మరో 15 మంది నాయకులు, కార్యకర్తలకు శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ చంగల్ రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు మణి రాజు, సురేష్, ఎర్రమ రాజు, సుబ్బ రాజు, చెంగమునిరాజు పాల్గొన్నారు.

గూడూరులో 150 మంది చేరిక

గూడూరురూరల్: పట్టణానికి చెందిన షేక్‌సలీం ఆధ్వర్యంలో 29, 30 వార్డులకు చెందిన 150 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సనత్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయన్నారు. సంక్షేమ పాలనచూసి వైఎస్సార్‌సీపీ వైపు ప్రజలు ఆకర్షితులవుతున్నట్టు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ గూడూరు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణప్రసాద్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్ర, జలీల్ పాల్గొన్నారు.

తిరుపతిలో 50 మంది చేరిక

తిరుపతి మంగళం : నగరంలోని 38వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లతారెడ్డి, సునీల్‌తోపాటు మరో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కో–ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.ఇమామ్, కార్పొరేటర్ నరేంద్ర ఆధ్వర్యంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారికి తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతినబూనారు. గతంలో తాము టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో పనిచేశామని, అయితే అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరో 30 ఏళ్లు అయినా ఆయా పార్టీలకు సాధ్యం కాదని చెప్పారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్ధి చేసే వారి పక్షాన ఉంటే విలువ, గౌరవం ఉంటుందన్నారు.



శ్రీకాళహస్తి : కండువాలు వేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

అభివృద్ధికి గంగిరెడ్డిపల్లి జై!

– 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పంచాయతీ ప్రజలు అభివృద్ధికి జై కొట్టారు. 90 శాతం ప్రజలు వైఎస్సార్సీపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరాయి. కండువాలు కప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమ పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. పంచాయతీ పరిధిలోని పద్మవల్లిపురం నుంచి రూ.70 లక్షలతో పెమ్మిరెడ్డి ఇళ్ల వరకు 1.5 కి.మీ మేర తారు రోడ్డు, కల్వర్టులు నిర్మించారని తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, శుద్ధినీటి కోసం రూ.8 లక్షలతో వాటర్ ప్లాంట్, రూ.లక్షతో రచ్చ బండ నిర్మాణం చేశారన్నారు. ఇవి కాకుండా సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంని చేసుకుంటామని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తరహాలో సేవా గుణం కలిగిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని తప్పకుండా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో.. కువైట్ సుబ్బయ్య, గంటాల రఘు, ఆంజనేయులు, దేవేంద్రయ్య, ఈశ్వరయ్య, కిరణ్, వెంకటాద్రి, కోదండ, నాగరాజు, జానీ, వెంకటసుబ్బయ్య, విజ్ఞయ్య, భాను, వెంకట ముని, బాలయ్య, ఉదయ్ కుమార్, భూపాల్ యాదవ్, మురళి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, సర్పంచ్ భారతి, నాయకులు పాల్గొన్నారు.



తిరుపతి రూరల్ : వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి